క్లుప్తంగా

ఆడ పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలి

మాడుగుపల్లి : ఆడపిల్లలు ఉన్నతంగా చదివి సమాజాభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని అన్నారు. మండలంలోని ఆగామోత్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు శనివారం 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమంపై ఆమె అవగాహన కల్పించారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, మూఢ నమ్మకాలను విశ్వసించొద్దని సూచించారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శేషగిరిరావు, అంగన్‌వాడీ టీచర్లు షకీరాభాను, హేమలత, పద్మ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా శ్రీనివాస్

కొండమల్లేపల్లి : డీఈఓ ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా చెరుపల్లి శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సముద్రాల శ్రీనయ్య, ఎబినైజర్, కొర్ర లోక్యానాయక్, జగదీశ్వర్, చంద్రయ్య, నరసింహ, దేవకుమార్, అక్కిరెడ్డి శ్రీపతిరావు, సైదానాయక్, అశోక్‌కుమార్, అశోక్‌రెడ్డి, కళమ్మ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన సంఘం మండల కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

కొండమల్లేపల్లి : శాలివాహన సంఘం మండల కమిటీని శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ శాలివాహన సంఘం అధ్యక్షుడు తోటపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరులు పార్టీలకు అతీతంగా రాజకీయంగా ఎదగాలన్నారు. కొండమల్లేపల్లి మండల నూతన కన్వీనర్‌గా ఏరుకొండ రాము, కోకన్వీనర్‌గా బొడ్డుపల్లి అంజిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ఎల్లయ్య, నీలకంఠం రాములు, ఎలిమినేటి సాయి, యాదగిరి, శంకర్, సైదులు, మల్లయ్య, దశరథం, వెంకటయ్య, శ్రీను, రాంబాబు, భాస్కర్, ముత్యాలు, శ్రీధర్, కృష్ణయ్య, జంగయ్య, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు బస్సులు నడుపుతాం : డీఎం పాల్

మిర్యాలగూడ టౌన్ : గ్రామీణ ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీని బట్టి బస్సులు నడుపుతామని మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ తెలిపారు. శనివారం తన చాంబర్‌లో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు స్పందించి ఫోన్ కాల్ చేసి తమ సమస్యలు డీఎం దృష్టికి తీసుకొచ్చారు. పలువురు ప్రయాణికులు సూచనలు, సలహాలు తెలిపారు.

బకల్‌వాడీ పాఠశాల అభివృద్ధికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి


మిర్యాలగూడ టౌన్ : స్థానిక బకల్‌వాడీ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఆ పాఠశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్ టీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆ పాఠశాల హెచ్‌ఎం ఎం కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ పి. శ్రీను, ఉపాధ్యాయురాలు పద్మావతి, నారాయణరెడ్డి, రాజు, వెంకట్‌రెడ్డి, అనిల్‌కుమార్, పద్మజ, నాగరాణి, సైదమ్మ, లీగల్ లీటరసీ క్లబ్ ఇన్‌చార్జ్ కస్తూరి ప్రభాకర్, కూరపాటి స్వాతి, సరిత, ధనలక్ష్మి, లోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీకి బలం.. కార్యకర్తలే

త్రిపురారం : గ్రామ స్థాయిలో కార్యకర్తలే బీజేపీ బలం అని, ప్రతి కార్యకర్తకు పార్టీ బాసటగా ఉంటుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్ద దేవులపల్లి, బాబుసాయి పేట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై గడప గడపకు తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పెద్దదేవులపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న బీజేపీ కార్యకర్తను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ సైదులు, గోపి, మేకల రామకృష్ణ, సంతోష్, వెంకన్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'గ్రామ స్వరాజ్'తో సుపరిపాలన

- యాప్‌లో పంచాయతీల పూర్తి సమాచారం నిక్షిప్తం
- నిధులు.. ఖర్చుల వివరాలన్నీ నమోదు
- పారదర్శకతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వాలు
- యాప్‌పై అవగాహన కల్పించాలంటున్న ప్రజలు



ఈ గ్రామ స్వరాజ్ యాప్

దేవరకొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు వివరాలు తెలుసుకునేందుకు వీలుగా గ్రామ స్వరాజ్ పేరుతో కేంద్రం యాప్ తీసుకొచ్చింది. ఇందులో పల్లెలకు వచ్చే నిధులు, జమ ఖర్చులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రతి గ్రామ పౌరుడు తెలుసుకోవచ్చు. ఈ యాప్ సుపరిపాలన అందించడానికి దోహద పడుతుంది. 2019లోనే ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చారు.

యాప్‌లో వివరాలు..

గ్రామ పంచాయతీకి సంబంధించిన అభివృద్ధి, సమాచారం, ఆర్థిక పురోగతి, ఆస్తుల నిర్వహణ, జియో ట్యాగింగ్, నిధుల మంజూరు, వ్యయం, పనుల పురోగతి వంటి తదితర వివరాలను ఇందులో పొందుపర్చారు. ఆయా పంచాయతీల ప్రజాప్రతినిధుల కమిటీలు, సర్పంచ్, కార్యదర్శుల సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. ప్రతీ ఏడాదికి సంబంధించిన అంచనా వ్యయాలు, అభివృద్ధి పనులు నివేదికలు ఇందులో కనిపిస్తాయి. పంచాయతీల పనులను భౌగోళిక వ్యవస్థ ద్వారా గుర్తిస్తున్నారు. ఒకసారి చేసిన పనులకు మరోసారి బడ్జెట్ కేటాయించడానికి వీలు లేకుండా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సంఘం నిధులు వివరాలు ఎన్ని పనులకు ఎంత ఖర్చు చేశారనే సమాచారం తెలుసుకోవచ్చు.

ఎలా తెలుసుకోవచ్చు..

ఇందుకు గాను స్మార్ట్‌ఫోన్‌కి ఇంటర్‌నెట్ సాయంతో గూగుల్ ప్లే స్టోర్ నుండి ఈ-గ్రామ్‌స్వరాజ్ యాప్‌ను డౌన్‌లోడు చేసుకోవాలి. యాప్ ఓపెన్ చేసిన తరువాత ముందుగా రాష్ట్రం, జిల్లా, పంచాయతీ పేర్లను నమోదు చేయాలి. మనకు ఏ ఏ వివరాలు కావాలో ఆ పేజీలో కనిపిస్తాయి. వీటిలోకి వెళ్లి పరిశీలిస్తే యేఏ పనులకు ఎన్ని నిధులు కేటాయించారు. ఎన్ని నిధులు ఖర్చు చేశారో క్షణాల్లో కనిపిస్తాయి. ప్రణాళిక ప్రకారం చేయకుంటే పౌరులు, యువకులు సంబంధిత అధికారులను ప్రశ్నించే అవకాశం ఉంటుంది. యువత చైతన్యవంతం అయితే పాలకవర్గాల పారపాట్లకు తావులేకుండా ప్రతీ పైసాను లెక్క ప్రకారం చేసే అవకాశం ఉంటుంది.

ప్రజలకు అవగాహన కల్పించాలి



ప్రభుత్వాలు పారదర్శక పాలన అందించడంలో భాగంగా రూపొందించిన ఈ-గ్రామ్ స్వరాజ్ యాప్‌పై సంబంధిత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి. ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి మంజూరు చేస్తున్న నిధులు, ఖర్చు వంటి పూర్తి వివరాలను తెలుసునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఇందుకు గాను ప్రభుత్వ అధికారులు కృషి చేయాలి.

– వంగూరి, వెంకటేశ్వర్లు

ఉపాధ్యాయులే నవసమాజ నిర్మాతలు

- సాగర్ ఎమ్మెల్యే భగత్

హాలియా : ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురుపూజ దినోత్సవాన్ని పురస్కరించుకొని నోముల ఎన్‌ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో సాగర్ నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తన తండ్రి నోముల నర్సింహయ్య ఆశయ సాధన కోసం పేద విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులను గౌరవించుకున్నప్పుడే వాళ్లకు గౌరవం ఇచ్చినట్లువుతోందని నమ్మకంతో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. అనంతరం నియోజక వర్గస్థాయిలో ఉత్తమ సేవలందించిన 200మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ జయమ్మ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ రాంబాబు, కాశీం, సంఘాల నాయకులు మధు, కృష్ణారెడ్డి, ప్రభాకర్, బీఆర్‌ఎస్ నాయకులు రవినాయక్, ముత్యాలు, రవి, ఎంఈఓలు బాలాజీనాయక్, బాలునాయక్, రాము పాల్గొన్నారు.


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాలకు మేలు

బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే భగత్ సమక్షంలో గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన 24 కుటుంబాలు, మాడుగులపల్లి మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఆరు కుటుంబాలు తన క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి సాధరంగా ఆయన పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు ఎంపీపీ వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి, మండల సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, రవి, మురళిచారి. పృథ్వీరాజ్, అమరేందర్‌రెడ్డి, సైదిరెడ్డి, వెంకన్న, షేక్ మహమూద్, నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఖాసీం, షేక్ సైయ్యద్ బాబా, షేక్ ఇస్మాయిల్ ఉన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని శాంతినగర్, సుందర్‌నగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన మండపాల్లో స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు ఎండి.సాదేఖాబేగం, ఖాదర్, ఉదయ్‌భాస్కర్, నరేష్, భిక్షం, రాజశేఖర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నియోజకవర్గ వ్యాప్తంగా 55మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, కందగట్ల అశోక్, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శనివారం దేవరకొండ పట్టణంలో రూ.2కోట్లతో నిర్మిస్తున్న దోబీ ఘాట్, ఫారెస్ట్ కార్యాలయం నుండి పర్వతరావు చెరువు వరకు రూ.6.50కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు గాను ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, ఆయా వార్డుల కౌన్సిలర్లు భూదేవిసైదులు, రయీస్, అశోక్ పాల్గొన్నారు.

హక్కులు అడిగితే రాజకీయం అనడం సరికాదు

- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ రాష్ట్ర జేఏసీ చైర్‌పర్సన్ జయలక్ష్మి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగుల తమ హక్కుల సాధనకు సమ్మె చేస్తుంటే రాష్ట్ర మంత్రి సత్యావతిరాథోడ్ రాజకీయ లబ్ధికోసం చేస్తున్నారనడం సరికాదని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ, ఏఐటీయూసీ) రాష్ట్ర జేఏసీ చైర్మన్ జయలక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మోకాళ్లపై ఉండి దండం పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో అంగన్‌వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. కేరళ, అస్సాం, పశ్చిమబెంగాల్ వంటి తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పండుగ బోనస్ వంటివి ఇస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేకపోతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ యూని యన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగలక్ష్మి, పార్వతి, అరుణ, నాగమణి, విజయ, ప్రమీల, మల్లేశ్వరీ, రాణి, కవిత, లక్ష్మమ్మ, వనజరాణి, బేగం, సైదమ్మ, స్వరాజ్యం, రాధాబాయి, ఎండీ సయీద్, సీఐటీయూ నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రాంమ్మూర్తి, రొండి శ్రీనివాస్, కేవీపీఎస్ రాష్ట్ర నేత రెమడాల పరశురాములు, రొండి శ్రీనివాస్ పా


మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీల సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న జయలక్ష్మి

హాలియా : అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శనివారం హాలియాలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, పార్వతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సైదులు, నాయకులు మణెమ్మ, ఫర్వీన్, శారద, యాదమ్మ, శాంత, రజిత, ఎల్లమ్మ, నీలా, శ్రీదేవి ఉన్నారు.

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 13వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలని, న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పరిపూర్ణ, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, అనురాధ, మమత, తేజవతి, బేబి, కవిత, విజయ, సుజాత, అలివేలు, వెంకటమ్మ, నీలబాయి, అనిత, పద్మ, సుజాత, భాగ్య, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ : ధర్నాలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ : అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తప్పుడు ప్రచారం ఆపాలని ఏఐటీయూటీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, జూలూరి వెంకట్రాములు, వలమల ఆంజనేయులు, వనం రాధిక, అరుణ, నాగమణి, శాంతాబాయి, మణెమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

చింతపల్లి : మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా 4వ రోజు హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం బకాయి ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు. ఈనెల 25న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ, వెంకటమ్మ, పద్మ, పుష్ప, రాములమ్మ, గిరమ్మ, అలివేలు పాల్గొన్నారు.

ముగిసిన అండర్ -17 జిల్లా స్థాయి క్రీడా పోటీలు


బహుమతులు అందుకుంటున్న విజేతలు

మిర్యాలగూడ : మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యా సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని శ్రీనివాస నగర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన అండర్ -17 జిల్లా స్థాయి గురుకుల పాఠశాలల క్రీడా పోటీలు శనివారం ముగిశాయని బీసీ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.సకీనా తెలిపారు. మూడు రోజులుగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని 12 గురుకుల పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ సత్తాను చాటారు. ఈ పోటీల్లో కబడ్డీ విభాగంలో ఎస్.ఉషారాణి టీం ప్రథమ (సింగిరెడ్డిపాలెం), గాయత్రి టీం ద్వితీయ (దామరచర్ల), చెస్‌లో మధుప్రియ ప్రథమ(మోటకొండూరు), సాయి జాహ్నవి ద్వితీయ (చందుపట్ల), క్యారమ్స్‌లో స్పందన, ఇందు ప్రథమ (అప్పాజీపేట), భవాని, విఘ్నేశ్వరి ద్వితీయ (దేవరకొండ), లాంగ్ జంప్‌లో జాహ్నవి ప్రథమ, స్పందన ద్వితీయ(తుమ్మడం), గాయత్రి తృతీయ (దామరచర్ల), హైజంప్‌లో గౌరి ప్రతమ (మోటకొండూరు), స్పందన ద్వితీయ (తుమ్మడం), తనుశ్రీ తృతీయ (దేవరకొండ), 1500 మీటర్ల పరుగు పందెంలో దుర్గాభవాని ప్రథమ (తుమ్మడం) వైష్ణవి ద్వితీయ (మద్దిరాల), పూజ తృతీయ (మునుగోడు), వాలీబాల్‌లో అశ్విని టీం ప్రథమ (దామరచర్ల), రేవతి టీం ద్వితీయ (మద్దిరాల)తోపాటు ఆయా విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించి అన్ని విభాగాల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాఠశాల స్థాయిలోనే క్రీడలను ప్రోత్సహిస్తున్నామన్నారు. అన్ని విభాగాల్లో క్రీడాకారులు గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీ ఇందిరా, పీఈటీలు శాంతి, శ్రీలత, స్వాతి, శోభ, నవనీత, వీణ, విజయ, లావణ్య తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలం

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్ననాయక్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకుండా నాణ్యతలేని భోజనాన్ని అందిస్తున్నారని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మానస, శ్రీహర్షిణి, పావని, శివాని, నరసింహ, శివ, అంజి, మహేష్, నిఖిల్, చంటి పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మెనూ పాటించాలి

దేవరకొండ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో సక్రమంగా మెనూ పాటించాలని యూ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కలమూరి పరుశురాం ప్రభుత్వాన్ని కోరారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారిగా విద్యార్థులకు అందించాల్సిన మెనూను సక్రమంగా అందించడం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో మహమ్మద్ సొబాన్, ఇస్లావత్ ప్రసాద్, మహమూద్, రవీందర్ పాల్గొన్నారు.


దామరచర్లలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

అడవిదేవులపల్లి : మద్యం సేవించి నిమజ్జన వాహనాలు నడిపిన వారితో పాటు ఉత్సవ కమిటీ సభ్యులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ ముత్తినేని సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిమజ్జనానికి వచ్చే సమయంలో వాహనాల డ్రైవర్లు మద్యం సేవించకుండా ఉండే విధంగా జాగ్రత్తపడాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ప్రశాంత వాతవరణంలో గణేష్ నిమజ్జనం చేసుకోవాలన్నారు. మండలంలోని సత్రశాల వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన బందోబస్తులో భాగంగా కొంతనందికొండ గ్రామానికి చెందిన 30మంది పిల్లలతో ఒక వ్యక్తి వచ్చాడని, అతడికి బ్రితింగ్ చూడగా 101 శాతం ఆల్కహాల్ ఉందని, అదే విధంగా త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన ధనావత్ శంకర్ అనే వ్యక్తిని కూడా బ్రితింగ్ చేయగా అతడికి 173 శాతం వచ్చిందరన్నారు. వీరికి కౌన్సెలింగ్ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

93శాతం వాటా కేటాయించాలి

హాలియా : మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 93శాతం వాటా కేటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ మామిడి రవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆ పార్టీ అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కో-కన్వీనర్లు లింగాల గోవర్ధన్, పెరిక రాము, కమిటీ సభ్యులు సురేష్, రాజు, వంశీ, గణేష్, మహిళా నాయకురాలు సత్యవతి, సంధ్య, నవ్య, అఖిల, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం


టై, బెల్ట్‌లు అందుకుంటున్న విద్యార్థులు, చిత్రంలో దాత శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థుల దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి తరి రాము అన్నారు. శనివారం మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కాకునూరి శ్రీనివాసరెడ్డి కొంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని 90మంది విద్యార్థులకు టై, బెల్ట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్‌రెడ్డి, తరి రాము మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, సర్పంచ్ కాంసాని శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ వెంకటరమణ, కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సైదిరెడ్డి ,అరుణ, విజయలక్ష్మీ, విమల, నరేషాచారి, బాలమణి, రఫియా బేగం, గ్రామస్తులు సైదిరెడ్డి, వెంకటేశం, అజ్జు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకం


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మిర్యాలగూడ అర్బన్ : ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకమని కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య తెలిపారు. శనివారం కళాశాలలో జాతీయ సేవా దినోత్సవాన్ని పురష్కరించుకుని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం) పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా భగత్ గెలవాలని యాదాద్రికి పాదయాత్ర

తిరుమలగిరి(నాగార్జునసాగర్): సాగర్ ఎమ్మెల్యేగా నోముల భగత్ రెండోసారి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ మండలంలోని బట్టువెంకన్న బావితండాకు చెందిన కొడావత్ దత్తు శనివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టాడు. బీఆర్‌ఎస్ నాయకులు ఆ పాదయాత్రను ప్రారంభించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, స్థానిక సర్పంచ్ జటావత్ దేవుడు నాయక్, పాల్గొన్నారు.


పాదయాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టులో 34రోజులు సమ్మె చేస్తే కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. వస్కుల అలివేలు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వస్కుల పూలమ్మ, సాలమ్మ, నిర్మల, ధనలక్ష్మి, యాదమ్మ, వెంకటమ్మ, మహాలక్ష్మి, శారద, రేణుక, మౌనిక, శోభ, రాణి పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది


మాడుగులపల్లి : భక్తులకు అన్నదానం చేస్తున్న రంజిత్ యాదవ్

మాడుగులపల్లి : అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్ అన్నారు. మండలంలోని పూసలపహాడ్ గ్రామంలో వినాయక మండపం వద్ద భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆయన అన్నదానం చేశారు. అంతకుముందు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గుండెబోయిన జానయ్య, దుర్గయ్య, సైదులు, వంశీ, పోతురాజు రామయ్య, శేఖర్, పసుల రామలింగయ్య, మహేష్, హరీష్ పాల్గొన్నారు.


హాలియా : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మలిగిరెడ్డి లింగారెడ్డి

హాలియా : పట్టణంలోని 6వ వార్డు శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శనివారం ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్‌రావు, సైదులు, రమేష్, యల్లయ్య, మల్లిఖార్జున్, మహేందర్‌రావు, కృష్ణయ్య పాల్గొన్నారు.